పెద్దమ్మ దయతో శుభం జరగాలి

ఎమ్మెల్యే హరీశ్‌రావుకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

సిద్దిపేట, మార్చి 5: సిద్దిపేట రూరల్ మండలం పెద్దలింగారెడ్డిపల్లిలో బుధవారం జరిగిన పెద్దమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొన్నారు. అమ్మ దయతో అన్నింటా శుభం చేకూరాలని ప్రార్థించారు. కాళేశ్వరం జలాలతో ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. అనంతరం దేవాలయ వార్షికోత్సవానికి తనవంతుగా రూ.50వేల ఆర్థిక సహాయాన్ని ముదిరాజ్ కుల సంఘం పెద్దలకు అందజేశారు.

పెద్దలింగారెడ్డిపల్లి పెద్దమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

పాత వేంకటేశ్వరదేవాలయ ఉత్సవాలకు ఆహ్వానం

సిద్దిపేట పట్టణంలోని పాత వేంకటేశ్వర స్వామి దేవాలయ 55వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 8వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జరగనున్నాయి. బుధవారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో కలిసి ఉత్సవాలకు రావాల్సిందిగా ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేశారు.

పలువురికి హరీశ్‌రావు పరామర్శ

శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట కమాన్, మార్చి 5: సిద్దిపేట పట్టణానికి చెందిన శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సిద్దిపేట అర్బన్ మండలం మందపల్లి గ్రామానికి చెందిన గోపాల మిత్ర ప్రతినిధి వెంకట్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

పారిశుధ్యం పనుల పరిశీలన

సిద్దిపేట, మార్చి 5: పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ సూచించారు. బుధవారం సిద్దిపేట పట్టణంలోని 31వ వార్డులో పారిశుధ్యం పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డులో ఎండుటాకులు కాల్చడాన్ని చూసి కాల్చవద్దని, వాటిని డంపింగ్ యార్డుకు పంపాలని సూచించారు. మంగమ్మతోట వద్ద మురుగు తొలిగింపు పనులను పరిశీలించారు. 11వ వార్డులో పర్యటించి వాటర్ ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో ఖాళీ స్థలం ఉన్నందున అధికంగా మొక్కలు నాటాలని సూచించారు. ఒకటో వార్డులో పర్యటించి నీటిని వృథా చేయవద్దన్నారు. ఏడో వార్డులో పర్యటించారు.

పారిశుధ్యం పనులను పరిశీలిస్తున్న సిద్దిపేట మున్సిపల్ కమిషనర్

ఎస్సీ వర్గీకరణలో లోపాలు సవరించాలి

బెజ్జంకి, మార్చి 5: ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన నివేదికలోని లోపాలు సవరించాలని ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు వడ్లూరి పరశురాములు కోరారు. మండలంలోని పెరుకబండ, కల్లెపల్లి గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం మండల కేంద్రంలో డప్పులతో బహిరంగ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పరశురాములు, భూమయ్య, శంకర్, రాజు, రూపేశ్, బాలయ్య, రాజమల్లయ్య, మల్లేశం, రాజు, అంజి, మహేందర్, మోహన్ పాల్గొన్నారు.

డప్పుల ప్రదర్శనలో ఎమ్మార్పీఎస్ నాయకులు

ముందస్తుగా మహిళా దినోత్సవ వేడుకలు

హుస్నాబాద్, మార్చి 5: హుస్నాబాద్ పట్టణంలోని వైశ్య భవన్‌లో ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో ముందస్తు మహిళా దినోత్సవాన్ని జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ఆటల పోటీలు నిర్వహించగా ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైశ్య సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు గౌరి శెట్టి సునీత, ప్రధాన కార్యదర్శి యాంసాని భాగ్య, కోశాధికారి గోగుల రాధిక, రాష్ట్ర సహాయ కార్యదర్శి హేమలత, వనిత క్లబ్ అధ్యక్షురాలు గౌరిశెట్టి రాణి, కోశాధికారి తంగళ్లపల్లి రాణి పాల్గొన్నారు.

కేక్ కటింగ్ చేస్తున్న మహిళలు

పేదింటి వధువుకు పుస్తెమట్టెలు అందజేత

కొండపాక(కుకునూరుపల్లి), మార్చి 5: కుకునూరుపల్లి మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన మేర మహేశ్వరి-భిక్షపతి దంపతుల కుమార్తె మాధురి పెండ్లికి బుధవారం కుకునూరుపల్లి ఆర్యవైశ్య సంఘం, ఉమ్మడి కొండపాక వాసవిక్లబ్ ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు, చీర, గాజులు, 50 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి కొండపాక వాసవిక్లబ్ అధ్యక్షుడు ఉప్పలరాజు, వేముల శివప్రసాద్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

వధువుకు పుస్తెమట్టెలు అందజేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

వాహనదారులు నిబంధనలు పాటించాలి

సిద్దిపేట టౌన్, మార్చి 5: వాహనదారులు విధిగా నిబంధనలు పాటించాలని సిద్దిపేట ట్రాఫిక్ ఏసీపీ సుమన్‌కుమార్ సూచించారు. పాత బస్టాండ్ వద్ద ట్రాఫిక్ నిబంధనలపై బుధవారం ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డుకు అడ్డదిడ్డంగా ఆటోలు పార్కింగ్ చేయవద్దని డ్రైవర్లకు సూచించారు. వాహనం నడిపే సమయంలో డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తప్పకుండా కలిగి ఉండాలని చెప్పారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులకు తీసుకువెళ్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతకుముందు సరైన పత్రాలు లేని 20 ఆటోలపై కేసులు నమోదు చేశారు. కార్యక్రమంలో సీఐ ప్రవీణ్‌కుమార్, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఏసీపీ సుమన్ కుమార్

వాహనదారులకు జరిమానా

మద్యంతాగి వాహనాలు నడిపిన మందుబాబులకు బుధవారం సిద్దిపేట న్యాయస్థానం జరిమానా విధించింది. ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ వివరాల ప్రకారం ..ట్రాఫిక్ సర్కిల్ పరిధిలో పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టామన్నారు. ఈ సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఆరుగురు మందుబాబులు పట్టుబడ్డారన్నారు. వారిని న్యాయమూర్తి కాంతారావు ఎదుట హాజరుపర్చగా వాహనదారులకు రూ.12,500 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారని చెప్పారు.

మైనార్టీ గురుకులం ఆకస్మిక తనిఖీ

గజ్వేల్, మార్చి 5: మున్సిపల్‌లోని ప్రజ్ఞాపూర్ మైనార్టీ గురుకులాన్ని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురుకులంలోని వంటశాలలో బియ్యం, పప్పుల నిల్వను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహారం ఇవ్వాలని, వేడివేడి ఆహారాన్ని అందించాలన్నారు. తప్పకుండా మెనూ అమలు చేయాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేలా చూడాలన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రవణ్, మున్సిపల్ కమిషనర్ నర్సయ్య, ఎంఈవో కృష్ణ పాల్గొన్నారు.

గజ్వేల్: విద్యార్థులతో మాట్లాడుతున్న గరిమాఅగర్వాల్

గురుకుల పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్

చేర్యాల, మార్చి 5: పట్టణంలతోని సాంఘిక సంక్షేమ ఎస్సీ గురుకుల పాఠశాలను బుధవారం అదనపు కలెక్టర్ అబ్బుల్‌హమీద్ సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలను పరిశీలించారు. అనంతరం గురుకుల పాఠశాలలో విద్యార్థుల కోసం తయారు చేసిన వంటలను పరిశీలించడంతో పాటు రోజువారీగా ఎలాంటి భోజనం పెడుతున్నారో అడిగి తెలుసుకున్నారు. అన్నం వండే కిచెన్, సామగ్రి భద్రపర్చే స్టోర్ రూమ్, డైనింగ్‌హాల్, కూరగాయలతో పాటు గురుకులంలో పండిస్తున్న కూరగాయల తోటను పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడి క్రమశిక్షణతో విద్య అభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పీఎన్.చారి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్ష రాసే విద్యార్థులకు రవాణా సౌకర్యం

కొమురవెల్లి, మార్చి 5: మండలంలోని గురువన్నపేట, పోసాన్‌పల్లికి చెందిన ఇంటర్ విద్యార్థులు చేర్యాల మండలంలోని ముస్త్యాల మోడల్ స్కూల్‌లో సెంటర్‌కు వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక నాయకులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఆయన పరీక్షలు ముగిసేవరకూ పరీక్షా కేంద్రానికి వెళ్లేలా సొంత ఖర్చులతో ఆటో సౌకర్యం కల్పించాడు. దీంతో ఇంటర్ విద్యార్థుల, వారి తల్లిదండ్రులు, ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే పల్లాకు కృతజ్ఞతలు తెలిపారు.

గురువన్నపేట నుంచి పరీక్ష కేంద్రానికి ఆటోలో వెళ్తున్న ఇంటర్ విద్యార్థులు

టెన్త్ విద్యార్థులకు వీడ్కోలు

కోహెడ, మార్చి 5: మండలంలోని శనిగరం ఉన్నత పాఠశాలలో టెన్త్ విద్యార్థులకు బుధవారం తొమ్మిదో తరగతి విద్యార్థులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఎం. సరళ మాట్లాడుతూ.. బాల్యం అనేది తిరిగి రానిదని, పాఠశాలలో గడిపిన రోజులు మర్చిపోలేమని గుర్తుచేశారు. అనంతరం విద్యార్థులు పాటలు పాడి నృత్యాలు చేశారు. కార్యక్రమంలో ఏపీసీ చైర్‌పర్సన్ సిరికొండ శ్యామల, ఉపాధ్యాయులు వేణుగోపాల్, బాల్‌రెడ్డి, జగదీశ్వర్, శ్రీనివాస్, లక్ష్మి, కరుణశ్రీ, కరీం, రవీందర్ పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

మత్స్యకారులకు శిక్షణ

కొండపాక(కుకునూరుపల్లి), మార్చి 5: కొండపాక మండలంలోని దమ్మక్కపల్లిలో బుధవారం మత్స్యకారులకు చేపలు పట్టేందుకు వల విసరడంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక శిక్షకుడి ద్వారా వల విసిరే విధానాన్ని ముదిరాజులు ఉత్సాహంగా నేర్చుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నీల మల్లేశం పాల్గొన్నారు.

దమ్మక్కపల్లిలో చేపల వల విసరడం నేర్చుకుంటున్న మత్స్యకారులు

జాబ్ మేళాకు స్పందన

హుస్నాబాద్, మార్చి 5: హుస్నాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఇండిగో విమానయాన సంస్థలో డ్రైవర్లు, లోడర్ల ఉద్యోగాల కోసం ఈ మేళా నిర్వహించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో నిర్వహించి ఈ జాబ్ మేళాకు 129మంది హాజరు కాగా ఇందులో హెవీ మోటార్ వెహికిల్ డ్రైవర్లుగా 60మంది, లైట్ మోటార్ వెహికిల్ డ్రైవర్లుగా 25మంది, లోడర్ వెహికిల్ డ్రైవర్లుగా 43మంది, టెక్నీక్షిషియన్‌గా ఒకరు ఎంపికైనట్లు క్యాంపు కార్యాలయం వర్గాలు తెలిపాయి.

ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న కంపెనీ ప్రతినిధులు

ఆకట్టుకున్న ఎగ్జిబిట్లు

కొండపాక(కుకునూరుపల్లి), మార్చి 5: కొండపాక మండలంలోని తిమ్మారెడ్డిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్లను ఉపాధ్యాయులు పరిశీలించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం సముద్రాల శ్రీనివాస్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్నమని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్లను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

చేర్యాల: కడవేర్గు ప్రాథమిక పాఠశాలలో..

చేర్యాల, మార్చి 5 : మండలంలోని కడవేర్గు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు బుధవారం స్వపరిపాలన దినోత్సవం జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో హెచ్ఎం కాసం ఉమారాణి, కడవేర్గు కాంప్లెక్స్ హెచ్ఎం చంద్రశేఖర్‌రావు, ఉపాధ్యాయులు గొంటి బుచ్చయ్య, బండమీది అజయ్‌కుమార్, వేణుగోపాల్, కొడిపల్లి ప్రశాంత్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలలో..

మండలంలోని కడవేర్గు ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం జరుపుకొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో హెచ్ఎం చంద్ర శేఖర్‌రావు, ఉపాధ్యాయులు రమేశ్, కృష్ణ మూర్తి, లింగయ్య, రామకృష్ణ, కాంతికృష్ణ, మమత, సాజీదా, అరుణ, ప్రీతి, సీఆర్పీ రవీందర్, దినేశ్, రమేశ్, చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్దూరు: రేబర్తి ప్రాథమిక పాఠశాలలో..



మర్కూక్: శివారు వెంకటాపూర్‌లో..

బూరుగు కనకయ్య విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మునిగడపలో...

జగదేవపూర్ మార్చి 5: మండలంలోని మునిగడప ఎంపీపీఎస్‌లో విద్యార్థులు స్వయంపాలన దినోత్సవాన్ని జరుపుకొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో మాధవరెడ్డి, కాంపెక్స్ హెచ్ఎం కనకయ్య హాజరయ్యారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం శ్యామలు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అశోక్, ఎస్తర్, సంతోష్, రాణి పాల్గొన్నారు.

రేబర్తి ప్రాథమిక పాఠశాలలో..

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 5: మద్దూరు మండలంలోని రేబర్తి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం హెచ్ఎం శంకర్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శివారు వెంకటాపూర్‌లో..

మర్కూక్, మార్చి 5: మండలంలోని శివారు వెంకటాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు స్వయంపాలన దినోత్సవాన్ని జరుపుకొన్నారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ హెచ్ఎం శంకర్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సజావుగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

సిద్దిపేట అర్బన్, మార్చి 5 : జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియెట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. బుధవారం జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షకు 95శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు అధికారులు వెల్లడించారు. మొత్తం 10,542 మంది విద్యార్థులకు 7,413 మంది జనరల్ విద్యార్థులు, 2,563 మంది ఒకేషనల్ విద్యార్థులు మొత్తం 9,976 మంది హాజరు కాగా.. 566 మంది గైర్హాజరయ్యారు. జిల్లా కేంద్రంలోని పలు పరీక్షా కేంద్రాలను కలెక్టర్ మనుచౌదరి పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని పలు పరీక్షా కేంద్రాలను సిద్దిపేట పోలీస్ కమిషనర్ బి.అనురాధ సందర్శించి పోలీస్ అధికారులు, సిబ్బందికి బందోబస్తు గురించి పలు సూచనలు చేశారు.

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో పరిశీలిస్తున్న కలెక్టర్ మనుచౌదరి

దేశాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

సిద్దిపేట టౌన్, మార్చి 5: దేశాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని జడ్జి స్వాతిరెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాలు బుధవారం రాత్రి ఎన్జీవోస్ భవన్‌లో జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో తమదైన ముద్ర వేస్తున్నారన్నారు. అంతకు ముందు కోర్టు భవనంలో జిల్లా న్యాయమూర్తి సాయిరమాదేవి ఆధ్వర్యంలో మహిళా సిబ్బంది, న్యాయవాదులకు ఆహారం తయారు చేయడం (ఫుడ్ కాంపిటేషన్) పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్జిలు, న్యాయవాదులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ వారోత్సోవాల్లో పాల్గొన్న జడ్జి స్వాతిరెడ్డి

దుబ్బాకకు తీరని అన్యాయం

మిరుదొడ్డి, మార్చి 5: కాంగ్రెస్ ప్రభుత్వంలో జిల్లాలోని దుబ్బాకకు తీరని అన్యాయం జరుగుతున్నదని బీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి ర్యాకం శ్రీరాములు అన్నారు. బుధవారం మిరుదొడ్డిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి సురేఖ, మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లాకు వచ్చే నిధులను మొత్తం హుస్నాబాద్ నియోజకవర్గానికే తీసుకువెళ్తున్నారని ఆరోపించారు. మంత్రులు నిధులను హుస్నాబాద్‌కు తీసుకువెళ్తుంటే కాంగ్రెస్ దుబ్బాక ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి చొద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరు మంత్రులు జిల్లాలోని అన్ని ప్రాంతాలకు సమానంగా నిధులు కేటాయించే విధంగా చూడాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా దుబ్బాక నియోజకవర్గానికి నిధుల విడుదలలో చిన్నచూపు చూస్తున్నారన్నారు.

పాఠశాలకు కలర్ ప్రింటర్ విరాళం

చేర్యాల, మార్చి 5 : మండలంలోని ఆకునూరు ఉన్నత పాఠశాలకు 1996-97 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు కలర్ ప్రింటర్‌ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఐలయ్య మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు చదువుకున్న పాఠశాలకు ప్రింటర్‌ను విరాళంగా అందించడం అభినందనీయమన్నారు. పూర్వ విద్యార్థులు తమ పాఠశాలకు అవసరం ఉన్న సామగ్రి అందజేయడంతో విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, 1990-97 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకునూరు పాఠశాలకు కలర్ ప్రింటర్ అందిస్తున్న పూర్వ విద్యార్థులు

విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

హుస్నాబాద్, మార్చి 5: విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, మున్సిపల్ మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య అన్నారు. బుధవారం హుస్నాబాద్‌లోని సీసీ రామన్ హైస్కూల్‌లో జరిగిన క్రీడా, సాంస్కృతిక దినోత్సవానికి వీరు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కాయిత నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న లింగమూర్తి, చంద్రయ్య

అగ్గి తెగులు నివారణకు చర్యలు తీసుకోవాలి

గజ్వేల్, మార్చి 5: వరిలో అగ్గి తెగులు నివారణకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారి నాగరాజు రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని పిడిచేడ్‌లో వరిపంటను ఆయన పరిశీలించిన అనంతరం మాట్లాడారు. వరి ఆకులపై కండే ఆకారంలో ఎర్రటి మచ్చ ఏర్పడి క్రమంగా ముదురు గోధుమ రంగులోకి మారుతుందన్నారు. నివారణ చర్యల కోసం రైతులు తాత్కాలికంగా నత్రజని వాడకాన్ని నిలిపివేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో గణేశ్, రైతులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు బావిలోపడి రైతు మృతి

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 5: ప్రమాదవశాత్తు బావిలో పడి రైతు మృతి చెందిన సంఘటన ధూళిమిట్ట మండలం బైరాన్‌పల్లిలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సాయిలు(68) తన వ్యవసాయ బావిలోని పంపుమోటర్ మరమ్మతుకు గురైంది. బావిలోకి దిగి పంపుమోటర్‌ను సరి చేశాడు. అనంతరం బావి నుంచి పైకి ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు బావిలో జారిపడి మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు, కూతురు ఉన్నారు.

త్రిశక్తి ఆలయ విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న ప్రతాప్‌రెడ్డి

ప్రత్యేక పూజలో పాల్గొన్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, మార్చి 5: మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో కొనసాగుతున్న త్రిశక్తి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో బుధవారం ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, మాజీ కౌన్సిలర్లు వరలక్ష్మీ కనకయ్య, శిరిషారాజు, మెట్టయ్య పాల్గొన్నారు. కార్యక్రమంలో సురేశ్, నర్సింహులు, వెంకట్ పాల్గొన్నారు.

లక్ష్మమారి కాపు గ్రామ కమిటీ ఎన్నిక

చేర్యాల, మార్చి 5 : మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన లక్ష్మమారి కాపు గ్రామ కమిటీని బుధవారం కుల సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అనుముల సిద్ధారెడ్డి, ఉపాధ్యక్షుడిగా అనుముల రాజశేఖర్‌రెడ్డి, కార్యదర్శులుగా గూడూరు రామచంద్రం, అనుముల రవి, క్యాషియర్‌గా అనుముల రాజశేఖర్‌రెడ్డి, సలహాదారులుగా కూస కృష్టారెడ్డి, అనుముల శ్రీనివాస్, కర్రె శ్రీనివాస్, కడుదూరి రాములు, పొన్నాల భిక్షపతి, కడుదూరి కనకయ్య ఎన్నికయ్యారు.

ఎయిడ్స్‌పై అవగాహన

చేర్యాల, మార్చి 5: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నెహ్రూ యువ కేంద్రం సిద్దిపేట ఆధ్వర్యంలో విద్యార్థులకు లైంగిక వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖ అధికారులు విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. అనంతరం యువకులకు డ్రాయింగ్ పోటీ నిర్వహించగా పోటీలో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు మొదటి బహుమతి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి సాధించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రణీత, పాలిటెక్నిక్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ అంజయ్య, యువ కేంద్రం అధికారి ఎం.రంజిత్‌రెడ్డి, ప్రోగ్రాం అధికారి కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మృతుడి కుటుంబ సభ్యులకు బియ్యం అందజేస్తున్న నాయకులు

కోహెడ, మార్చి 5: మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన పోలు నారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. బుధవారం పద్మశాలీ మండల సంఘం నాయకులు కొక్కుల రమేశ్, వేముల నరేశ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 25కేజీల బియ్యం, ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, శ్రీనివాస్, భాను శంకర్, సంతోష్, శ్రీపాల్, మహేందర్ పాల్గొన్నారు.

వర్గల్ మండలంలో...

వర్గల్, మార్చి5: సమగ్రశిక్షా అభియాన్‌లో భాగంగా విధులు నిర్వహిస్తూ అకాల మరణం చెందిన కుటుంబాలను ఆదుకున్నారు. గజ్వేల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు రూ.లక్షా 99వేలు అందజేశారు. కార్యక్రమంలో పీఆర్టీయూ, ఇతర సంఘాల నాయకులతో పాటు రాష్ట్ర సమగ్రశిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దుండిగల్ యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి డ్యాగ నవీన్, సీఆర్‌పీలు కరుణాకర్, కుమార్ పాల్గొన్నారు.

మట్టి అక్రమ తరలింపుపై కొరడా

అక్రమంగా మట్టిని తరలిస్తూ పట్టుబడ్డ వ్యక్తులు

మర్కూక్, మార్చి 5: మండలంలోని కర్కపట్ల గ్రామ శివారు న